ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
గురువారం 6, ఏప్రిల్ 2023 8 పేజీలు

## మహనీయుల జీవితం ఆదర్శప్రాయం

జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



2 లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 33

సహర్

ఉ॥ 04 : 41



## ప్రజా సమస్యల్ని పక్కతోవ పట్టిస్తున్న ప్రభుత్వం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

-ప్రభుత్వానికి పరిపాలన చేతకావడం లేదు

-బిజేపి, బిఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడు తున్నాయి

-ప్రజల దృష్టిని మరల్చడానికి ఈ లీకేజి డ్రామా

-ప్రశ్నాపత్రాల లీకేజికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

-సిఎల్పీ నేత భట్టి విక్రమార్క



2 లో..

## జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డా॥బాబు జగ్జీవన్ రామ్



2 లో..

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

దేశంలో సమానత్వం కోసం పోరాడి సమాజహితం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి డా॥బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డా॥బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలకు ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, మంచిర్యాల శాసన సభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, మంచిర్యాల ఆర్డివో వేణు, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డిలతో కలిసి హాజరై బాబు జగ్జీవన్ చిత్రపటానికి పూల వేసి నివాళులర్పించారు.

## బాధిత కుటుంబాలకు మంత్రి అల్లోల పరామర్శ



2 లో..

## పేపర్స్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ అసలు రంగు బయటపడింది



- నిర్మల్‌లో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన మంత్రి అల్లోల, నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

పేపర్స్‌లీకేజీ వ్యవహారంలో బీజేపీ సఅలు రంగు బయట పడిదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరన్‌రెడ్డి అన్నారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని దివ్యాగార్డెన్‌లో పార్టీ నాయకులు, కార్య కర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మంత్రి విలేకర్లతో మాట్లాడారు.

2 లో..



2 లో..

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

# ప్రజా సమస్యల్ని పక్కతోవ పట్టిస్తున్న ప్రభుత్వం

## -అర్ధరాత్రి బండిని అరెస్టు చేయాల్సిన అవసరం లేదు..
## ---సిఎల్పీ నేత భట్టి విక్రమార్క



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** హాథ్ సే హాథ్ జోడో, పీపుల్స్ మార్చ్ యాత్ర 21వ రోజుకు చేరింది.. యాత్రలో భాగంగా భట్టి అనేక విషయాలపై సమస్యలపై స్పందించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలి, వాటి నుండి దృష్టిని మళ్ళించాడానికి పేపర్ లీకేజిల వ్యవహారాన్ని తెరపైకి తీసుకువచ్చి మైండ్



గేమ్ ఆడుతున్నాయని దుయ్య బట్టారు. మొన్నటికి మొన్న టిఎస్‌పిఎస్, ఈ రోజు పదవ తరగతి ఇది ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనం పరిపాలన దక్షితలేని కేసిఆర్ ఈ రాష్ట్రాన్ని పరిపాలించడంలో అర్థం లేదు లక్షల మంది విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సరికాదు బిఆర్ఎస్ ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు. దోపిడి దొంగల చేతుల్లో నలిగిపోకుండా తమ భవిష్యత్తు కోసం విద్యార్థులు పోరాడాలని పిలుపు నిచ్చారు. తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తానని వాగ్దానం చేసిన బిఆర్ఎస్ ఇల్లు చక్క దిద్దుకోవడం వదిలేసి ఎన్నికలలో అన్ని పార్టీలకు ఫండింగ్ చేస్తాను అనడం హాస్యాస్పదం.

**-ఓపెన్ కాస్ట్ మైనింగ్‌తో సింగరేణి ప్రాంతాన్ని బొందల గడ్డలుగా మార్చిన బిఆర్ఎస్...**

బిఆర్ఎస్ ప్రభుత్వం ఓపెన్ కాస్ట్ మైన్లతో సింగరేణి ప్రాంతాన్ని బొందల గడ్డలుగా మార్చేసిందన్నారు, గాలి, నీరు, భూమితో పాటు ప్రజలను కాలుష్య కోరలకు నెట్టేస్తున్నారని, సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు దారా దత్తం చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణిలో ఉద్యోగాలు ఎందుకు పెరగడం లేదు ఉన్న ఉద్యోగాలు ఎందుకు తగ్గిపోతున్నాయి వేల కోట్ల డిపాజిట్లతో లాభాల బాటలో ఉన్న సింగరేణి నేడు ఎందుకు అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.?సింగరేణి అప్పుల ఊబిలోకి నెట్టింది ఎవరు.? భూగర్భ గనుల్లో ప్రాణాలను పణ్ణంగా పెట్టి రక్తాన్ని చెమటగా చిందిస్తూ జాతికి వెలుగులు నింపినటువంటి కార్మికుల జీవితాల్లో చీకట్లను ఎందుకు నింపింది, సింగరేణిలో 60వేల మందిని ఉద్యోగాలను తొలగించి రోడ్డుపాలు చేశారని, స్వరాష్ట్రం వస్తే మన కొలువులు మనకే అని ఎంతో మంది బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, అంతరాష్ట్ర కార్మికులను తీసుకువచ్చి అతి తక్కువ జీతాలలో శ్రమ దోపిడి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 130 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిని సమస్యల వలయంలోకి నెట్టింది ఎవరు. కేసిఆర్ పాలనలో అవినీతి కోరల్లో చిక్కుకున్న సింగరేణి పరిరక్షించుకోవాలంటే ఇందిరమ్మ రాజ్యం వస్తేనే సాధ్యం అని ఆయన అన్నారు.

# జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన మహోన్నత వ్యక్తి

## -కలెక్టర్ బదావత్ సంతోష్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5తేదీన జన్మంచిన డా॥బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించాడాన్ని 27 సం॥ల చిన్న వయసులోనే శాసనసభ్యులుగా ఎన్నికయ్యాడని తెలిపారు. భారత పార్లమెంట్‌లో వివిధ మంత్రి పదవులు నిర్వహించారని వరుసగా 30సం॥ల పాటు కేంద్ర శాసన సభ్యుడిగా క్యాబినేట్ మంత్రిగా, కార్మిక కమ్యూనికేషన్ రవాణ, రైల్వే రవాణ కమ్యూనికేషన్ ఉపాధి పునరావాసం ఆహార వ్యవసాయ రక్షణ, నీటి పారుదల శాఖ మంత్రిగా సేవలు అందిచండంతో పాటు వినుత్న సంస్కరణలతో దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ఇండ్లో-పాక్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రిగా బంగ్లాదేశ్ ఏర్పాటులో సమక రించారని అంటరాని వారికి సమానత్వం కోసం



జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. నేటి రోజున యావత్ దేశ వ్యాప్తంగా డా॥బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జరుపుకుకోవడం ఆయన అందించిన విశిష్టత సేవలకు మనం అందిస్తున్న గౌరవాన్ని మహానీయులు చూపిన ఆదర్శ మార్గాలను అనుసరించి వారి ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెంట రాజయ్య, ఎస్., ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లపెల్లి వెంకటేష్, ఎంఆర్‌పిఎస్ గొడిసెల దశరథం, నాయకులు సిహెచ్ రాజమల్లు, జెట్టి చరణ్, సుధీర్, అంజయ్య, లింగయ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేపర్స్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ అసలు రంగు బయటపడింది

**మొదటిపేజి తరువాయి :** పేపర్స్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ అసలు రంగు బయట పడిందని, పదవ తరగతి ప్రశ్నపత్రం లీకేజీ నింధితుడితో బండిసంజయ్ సహా బీజేపీ నేతలతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం డైరెక్షన్‌లో ఇదంతా జరుగుతున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయన్నాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్రం కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వంను బద్నాం చేయాలని ఆలోచిస్తుంద న్నారు. మొన్న టిఎస్‌పిఎస్‌సి పేపర్, నిన్న పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో బీజేపీ నేతలు, ఆ పార్టీ సానుభూతిపరులు కుట్ర కోణంపై



నిష్పక్షపాతంగా దర్యాప్తు కొనసాగుతుందన్నారు. దోషులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదన్నారు. బీజేపీ నేతల తీరును నిరసిస్తూ బుధవారం రోజు రహదారిపై బండిసంజయ్ దిష్టిబొమ్మను మంత్రి, నాయకులతో కలిసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు మారుగొండ రాము, ధర్మాజి రాజేంధర్, ఎర్రవోతు రాజేంధర్, సత్యనారాయణ, రమేష్, పాకాల రాంచందర్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహనీయుల జీవితం
# ఆదర్శప్రాయం

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



**మొదటిపేజి తరువాయి :** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్వీజన్ రామ్ జీవితం అందరికి ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, ఎస్పి సురేష్‌కుమార్, జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, శాసన మండలి సభ్యుడు దండే విఠల్, ఆసిఫాబాద్, సిర్పూర్ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్పలతో కలిసి హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ప్రతీ ఒక్కరు సాధించేందుకు కృషిచేయాలని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయ వేత్త, అణగారిని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహావ్యక్తి అని అన్నారు. భార రాజ్యాంగ సభ సభ్యునిగా, 1977 నుండి 1979 వరకు ఉప ప్రధాన మంత్రిగా, పార్లమెంటేరియన్‌గా పనిచేశారని తెలిపారు. ఆయన చెప్పిన మార్గ ఆచరణ నీయమని, ఆయన ఆశయాలను ప్రతీ ఒక్కరు సాధించేందుకు కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఫోరం సభ్యుడు అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి మల్లికార్జున్, గ్రంధాలయ సంస్థ చైర్మన్, వివిధ సంఘాల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు మంత్రి అల్లోల పరామర్శ

సారంగాపూర్, ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** సారంగాపూర్ మండలంలోని కౌట్ల(బి) గ్రామానికి చెందిన గొర్ల వెంకట్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను బుధవారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన శాంతినగర్ కాలనీకి చెందిన మరొకరు టీఆర్ఎస్ కార్యకర్త కౌట గంగాధర్ అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను మంత్రి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎంపిపి అట్ల మహిపాల్ రెడ్డి, జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవరావు, డిసిసిబి డైరెక్టర్ ఐర నారాయణరెడ్డి, మండల రైబాస అధ్యక్షులు మధుకర్‌రఎడ్డి, స్థానిక సర్పంచ్ యశోధ పోతారెడ్డి, ఉప సర్పంచ్ బట్టు సాయన్న, ఎక్స్ ఎంపిటిసి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## - కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** విద్యార్థుల ఆరోగ్యం పట్ల వసతిగృహ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని చున్నంబట్టివాడ, సాయికుంటలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సమీకృత బాలుర వసతి గృహన్ని ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి ఆకస్మిక తనిఖి చేసి పాఠశాల, వసతి గృహంలోని గదులు, భోజనశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల వసతి గృహ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమయానికి మెను ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. వసతి గృహంలోని గదులు, మూత్రశాలలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుద్ధ్య నిర్వహణ ఉండాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల పట్ల ఎప్పకటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్‌రామ్

**ముధోల్, ప్రభాతవార్త :**



దేశ మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్‌రామ్ అందరికి ఆదర్శప్రాయుడని ప్రముఖులు పేర్కొన్నారు. బుధవారం ముధోల్‌లోని మోచీ సంఘం, ఎంఎపిడివో కార్యాలయం, సామాజిక ఆసుపత్రిలో స్వాతంత్ర సమరయోధుడు , సంఘ సంస్కర్త, రాజకీయవేత్త దేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ విజయ్ ఆనంద్, డాక్టర్ సాయి సువర్ధన్, మోచీ సంఘం గౌరవ అధ్యక్షులు భోజారాం, అధ్యక్షుడు భూమన్న, ఉపాధ్యక్షుడు అబ్బయ్య, కార్యదర్శి సురేష్, కోశాధికారి ముత్యం, సలహాదారుడు సాయిలు, సభ్యులు రమేష్, గంగాధర్, నరేష్, పవన్, రవి, కో ఆప్షన్ సభ్యుడు ఖాలీద్, యుడిసి కాజానాజీముద్దిన్, స్టాఫ్ నర్సు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

బడుగు, బలహీనవార్గల ఆరాధ్యదైవం మహాత్మాజ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 11వ తేదిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు, జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్‌లు అన్నారు. ఈ సందర్భంగా వారు బుధవారం రోజు పత్రిక ప్రకటన విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు అహర్నిషలు కష్టపడ్డారని అన్నారు. ఆ రోజుల్లో భారతదేశాన్ని పాలిస్తున్నటువంటి తెల్లదొరలే జ్యోతిబాపూలేకు మహాత్మా అనే బిరుదు ఇచ్చారంటే ఆయన ఘనకీర్తి ఎంతో గొప్పదని తెలుస్తుందన్నారు. అంతేకాకుండా బహుజన జాతికోసం నిరంతరంగా పూలే పనిచేశారని ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నా ప్రభుత్వ సెలవుదినంగా మాత్రం ప్రకటించడం లేదని పేర్కొన్నారు. ఈ సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాత్మాజ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 11వ తేదిన సెలవుదినంగా ప్రకటించాలని వారు విజ్ఞప్తిచేశారు.

## పోయిందనుకున్న మొబైల్ ఫోన్ ఐటీకోర్ ఆధారంగా దొరికింది

**సారంగాపూర్, ప్రభాతవార్త :**




నిర్మల్‌కు చెందిన ఇళయజుద్దిన్ అనే వ్యక్తి రియల్‌మీ మొబైల్ ఇటీవల గండిరామన్న పార్కు సమీపంలో బైక్‌మీద వెళ్తున్నప్పుడు పడిపోయింది. ఈ విషయమై సారంగాపూర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించగా ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి వెంటనే స్పందించి ఐటీ కోర్ సిబ్బంది నిర్మల్‌కు చెందిన ఆర్ఎస్ఐ రవినాయుడు సహకారంతో మొబైల్ లొకేషన్ ఆధారంగా దాన్ని చేధించి సంబంధిత వ్యక్తికి అప్పగించారు. ఇళయజుద్దిన్, పలువురు ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డికి, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## ముధోల్ నూతన ఎస్సైగా సాయి కిరణ్

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సాయి కిరణ్ బుధవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘీక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై తిరుపతి భైంసా పట్టణ

## నూజువీడు ఎరువులపై రైతులకు అవగాహన

**కుభీర్, ప్రభాతవార్త :**



కుభీర్ మండలంలోని పార్డి(కె) గ్రామంలో నూజువీడు ఎరువుల కంపెనీ అధికారులు బుధవారం రోజు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని గోజల రాజలింగు అనే రైతు మొక్కజొన్న విన్నర్ ఎన్ఎంహెచ్ 8352 పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించి రబీపంటకు నూజువీడు ఎరువులు(విన్నర్ ఎన్ఎంహెచ్ 8352) రకంపై రైతులకు వివరించడం జరిగింది. ఈ ఎరువులు వాడడం వలన అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్డి(కె) గ్రామంతోపాటు తండా, బెల్గాం, కుభీర్, దార్‌కుభీర్, జాంగమ్,చోండి గ్రామ రైతులు, నూజివీడు కంపెనీ ప్రతినిధులు శ్రీకాంత్‌రఎడ్డి, డిఆర్ఎం రామ్ మోహన్, సాయినాథ్, గ్రామ సర్పంచ్ ఆకుల గంగాధర్, డి.రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యానికి బానిసై ఒకరి మృతి

**సారంగాపూర్, ప్రభాతవార్త :**



సారంగాపూర్ మండలం చించోలి(ఎం) గ్రామానికి చెందిన ఐటీ మల్లేష్(40) గత కొంతకాలంగా మధ్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకుని మృతిచెందినట్లు ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. మల్లేష్ భార్య మధ్యం తాగవద్దని ఎంత చెప్పినా వినేవాడు కాదని, కుటుంబ సభ్యులందరూ కలిసి బజరాహత్నూర్‌లో శుభకార్యానికి వెళ్లగా ఫంక్షన్‌హాల్ నుంచి మల్లేష్ ఒక్కడే ఇంటికి తిరిగివచ్చాడని, కుటుంబ సభ్యులు ఎంత ఫోన్‌చేసినా లేపకపోవడంతో పక్కింటివారికి ఫోన్‌చేసి వెళ్లి చూడమని తెలుపగా అప్పటికే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఉన్నాడని తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు వచ్చి తలుపులు తీయగా మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

## సర్దార్ పాపన్నగౌడ్‌కు నివాళులు

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ మండలలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాన్న గౌడ్ 313వ వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలువరు ఆయన చేసిన సేవలను, కృషి గురించి, పోరాట స్ఫూర్తిని కొనియాడారు. పాపన్నగౌడ్ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నియోజకవర్గ మోకుదెబ్బ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి ఆకుల అంజయ్యగౌడ్, ముధోల్ మండల మోకుబెద్బ గౌడ సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం సభ్యులు తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నిర్మల్ వార్త**

## బాధిత కుటుంబాలకు శ్రీహరిరావు పరామర్శ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లాలోని నిర్మల్, సారంగాపూర్, దిలావర్‌పూర్ మండలాల్లోని పలువురు బాధిత కుటుంబ సభ్యులను బుధవారం రోజు కూచాడి శ్రీహరిరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధైర్యపడొద్దని, ఇలాంటి సమయంలో ధైర్యంగా ఉండాలని అన్నారు. ఆయన వెంట జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఫణీంధర్‌రావు, సోమ భీంరెడ్డి, భూపతిరెడ్డి, గాజుల రవికుమార్, కొంతం గణేష్, తుఫ్రాన్ సురేష్, నంద ముత్యం, ఆయా మండలాలనాయకులు ఉన్నారు.

## బండి సంజయ్ అరెస్ట్‌ను నిరసిస్తూ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**ఖానాపూర్, ప్రభాతవార్త :**



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో బిజెపి నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి జానుభాయ్ రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రజలకు హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందని ఆరోపించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సంజయ్‌ను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ధ్వజమెత్తారు. ఈ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాత్రి అక్రమంగా పోలీసులు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్ట్ చేయడంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులనఉ అరెస్టులతో అణచివేస్తున్నారని పట్టణ అద్యక్షులు నాయిని సంతోష్ మండిపడ్డారు. వెంటనే బండి సంజయ్‌ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులు వారిని అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దేశాయ్ రాము, మామిడాల సుధాకర్, బీజేపీ సీనియర్ నాయకులు తోకల బుచ్చన్నయాదవ్, దాదేమల్లయ్య, అంకం మహేంధర్, సింహరాజుల ఆనంద్, పొద్దుటూరి గోపాల్‌రెడ్డి, నాయిని లక్ష్మణ్, దాసరి శ్రీనివాస్, నిమ్మగడ్డ శ్రీనివాస్, ఆసం సాయికృష్ణ, పరిమి కృష్ణ, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నపెన్న రాజశేఖర్, గరిగంటి సాయి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు

**కుభీర్, ప్రభాతవార్త :**

కుభీర్ మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కుభీర్ మండలంలోని ఆయా గ్రామాలతో పాటు ఎస్సీ వాడలో బాబు జగ్జీవన్‌రామ్ చేస్తున్నటువంటి సేవలను, త్యాగాలను స్మరించుకోవాలని, ఆయన ఆశయాల సాధ కోసం మనందరం కృషి చేయాలని అన్నారు. ఆ మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచుకున్నారు. కుభీర్ మండల తహసిల్దార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను ఎప్పటికి మరువకూడదని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కుభీర్ మండల తహసిల్దార్ బి.విశ్వంబర్, గిరిధవర్లు, వీఆర్ఏలు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డా॥బాబు జగ్జీవన్ రామ్ మచ్చలేని నాయకత్వం నేటి విద్యార్థులకు ఆదర్శం

**-సిఓఈ బెల్లంపల్లి ప్రిన్సిపల్ ఐనాల సైదులు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



సమతా వాదిగా, మచ్చలేని నాయకుడిగా భారతదేశం హరిత విప్లవ నాయకుడిగా పేరు పొందిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నాయకత్వ పటిమ నేటి విద్యార్థులకు ఆదర్శనీయమని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సి బెల్లంపల్లి ప్రిన్సపల్ ఐనాల సైదులు అన్నారు. బుధవారం గురుకులంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఉత్సవాల్లో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచే అసమానతలను వివక్షతను ఎదిరించే తిరుగుబాటుతత్వం కలిగిన జగ్జీవన్ రామ్ ఆలోచనలు నేటికి అనుసరణీయమన్నారు. సామాజిక చైతన్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడమే కాకుండా అనేక సామాజిక రాజకీయ ఉద్యమాలకు దిశ నిర్దేశం చేసిన బాబు జగ్జీవన్ రామ్ విద్యార్థి దశ నుండే గొప్ప నాయకుడిగా ఎదిగారన్నారు. నాటి సమాజంలో కులం పేరుతో చూపెట్టిన వివవక్షతలను ప్రశ్నించి సమానత్వాన్ని కాంక్షించారన్నారు. అలుపెరగని ఆయన రాజకీయ జీవితంలో చివరి కంట మచ్చలేని నాయకుడిగా సమ సమాజ నిర్మాణాన్ని



ఆకాంక్షించిన గొప్ప రాజకీయవేత్తగా నిలిచారన్నారు. అంతేకాకుండా చరిత్రని లోతుగా ఆధ్యయనం చేసిన అధ్యయనశీలిగా బాబు జగ్జీవన్ రామ్ ఆలోచనలు నేటికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎండి కౌసర్, కాసర్ల రాజేందర్, అధ్యాపకులు శ్రీరామ వర్మ, మిట్ట రమేష్, చందా లక్ష్మీనారాయణ, ప్రేమలత, వ్యాయమ ఉపాధ్యాయులు రాకేష్, వామన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి నాయకుల అక్రమ అరెస్టు

**-కేసిఆర్‌కు రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి**

**-తెలంగాణ రాష్ట్రంలో బిజేపి జెండా ఎగరవేయబోతుంది.**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



పట్టణంలోని బిజేపి నాయకులను అక్రమ అరెస్టు చేసి పోలీసు స్టేషన్లో నిర్భంధించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు ఆరుముళ్ళ పోశం, టౌన్ ప్రెసిడెంట్: మహంకాళి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సంఘ రవి, జంగపెల్లి మల్లయ్య, ఎస్సి మోర్చా అధ్యక్షులు బంగారి ప్రసాద్, బిజేవైఎం ప్రధాన కార్యదర్శి ఒరిగంటి సాయి, పలువురు బిజేపి నాయకులను బుధవారం తెల్లవారుజామున అక్రమ అరెస్టు చేసి పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో నిర్భంధించారు. ఈ సందర్భంగా ఆరుముళ్ళ పోశం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని అక్రమ అరెస్టు చేసిందే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా బిజేపి నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తూ పోలీస్ స్టేషన్లో నిర్భంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తక్షణమే ఈ ప్రభుత్వం బండి సంజయ్‌ని భేషరతుగా రిలీజ్ చేయకపోతే భారతీయ జనతా పార్టీ వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరగుతుందని తెలిపారు. ఆ తరుణంలో ఏది జరిగిన రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. తెలంగాణలో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులను కేసిఆర్ అణచివేసే కుట్ర చేస్తున్నారు. అని ఆయన ధ్వజమెత్తారు. దీనిని తెలంగాణ ప్రజలు గమనిస్తూ ఉన్నారని ప్రజస్వామికంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌కు రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఎన్ని అడ్డంకులు సృష్టించిన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బిజేపి జెండా ఎగరవేయబోతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# మహానీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలి

జన్నారం, ప్రభాతవార్త



మహానీయుల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తిమ్మాపూర్ సర్పంచ్ జాడి గంగాధర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బుధవారం రోజున జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జాడి గంగాధర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహానీయుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన మహానీయులను మారవరాదని వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అదే విధంగా జన్నారం మండల కేంద్రంలోని స్నేహ యూత్ అధ్యక్షుడు దూమల్ల రమేష్ మాట్లాడుతూ దేశ ఉపప్రధానిగా, కార్మిక శాఖ మంత్రిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. 50 ఏండ్లు రాజకీయ ఎన్నికల్లో గెలుస్తూ ప్రపంచ రికార్డు సృష్టించిన మహానీయులు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఫసిఉల్లా, పోనకల్ వార్డు సభ్యులు గంగన్న , అల్లం పెద్దన్న, ఎన్ వైకే ఎన్ ఎస్ వి బచ్చల శివ కుమార్, గ్రామ పెద్ద ధూమల్ల ఎల్లయ్య, పోషం, భూమన్న, యూత్ సభ్యులు ప్రశాంత్, ప్రవీణ్, అరుణ్, జై కుమార్, నిశాంత్, వినోద్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై

ఉట్నూర్,ప్రభాతవార్త:




మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన క్రీ.శే సీతాగొంది ఆత్రం సుధాకర్ జ్ఞాపకార్థం విశ్రాంత ఏఎస్సై శ్యామ్‌రావ్ నెలకొల్పిన చలి వేంద్రాన్ని ఉట్నూర్‌లోని ఎన్టీఆర్ చౌక్ వద్ద ఉట్నూర్ ఎస్సై భరత్ సుమన్, లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతితో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కుమ్మర సంఘం నాయకులు తోగరీరఘు, రజక సంఘం డివిజన్ అధ్యక్షులు మరికంటి నారాయణ, గంట విజయ, అలీం ముంజయ్ గంగేశ్వర్, దుట రాజేశ్వర్, కొత్తపల్లి మహేందర్, లింగాగౌడ్, దుట మహేందర్, కాల్వ రవి, ఆత్రం సాయి, ఆశన్న, దుట మహేందర్, దర్శిని గంగారాజు పాల్గొన్నారు.

## స్వేరోస్ ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ సముదాయంలోని బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి స్వేరోస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కేంద్ర మంత్రిగా పార్లమెంట్‌లోహరిత విప్లవం, అనేక సంస్కరణలకు నాంది పలుకుతూ పునాది వేసిన గొప్ప దర్శనికుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యాదర్శి పసుల సంతోష్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కుంటాల రమేష్, టీటీయూ జిల్లా అధ్యక్షులు సోగుల సుదర్శన్, నాయకులు బామ్సెఫ్ జిల్లా అధ్యక్షుడు గణేష్ మెకానే, కోల్లూరివ శంకర్, కత్రి పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**-ఎంపీపీ గడ్డం శ్రీనివాస్**

దండేపల్లి, ప్రభాతవార్త



డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలు దండేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ గడ్డం శ్రీనివాసన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సమాజంలో అణగారిని వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన బడుగు బలహీన వర్గాల నేత సమతవాది దేశ స్వాతంత్ర్యం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొర్విచెల్మ ఎంపీటీసీ ముత్తె రాజన్న, బోడ నర్సింగన, శ్రీరాములు, వెంకటేష్, మండల పరిషతన కార్యాలయ సిబ్బంది అరుణ్, కవిత, సలీం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

బెల్లంపల్లి, ప్రభాతవార్త



భారత ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అంబెద్కర్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మీ సేవ దగ్గర గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా వచ్చిన సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ మాట్లాడుతూ బాల్య దశ నుండే దిక్కార స్వభావం కలిగిన బాబు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని భారత తొలి ఉప ప్రధానిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని అన్నారు. బాబు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు మల్లారపు చిన్న రాజాం, రిటైర్డ్ ప్రిన్సిపల్ దసరపు ఎల్లయ్య, మిట్టపల్లి మల్లయ్య, ఏళ్తూరి శంకర్, బొంకురి రాంచందర్, నేతకాని మహార్ హక్కుల సంఘం రాష్ట్ర నాయకుడుకమెర దుర్గయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు అయిల్ల రామకృష్ణ, అడ్లురి ఎక్నాథ్, ఇనుముల రాయమల్లు, కొత్తూరు కనకయ్య, మంతెన కొమురయ్య, రత్నం అయిలయ్య, బర్రె మధునయ్యలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

బెజ్జూర్ ,ప్రభాతవార్త:

బెజ్జూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అడ్డురి రాజేష్, నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళురల్పించారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ బీహార్‌లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన గొప్ప సంఘసంస్కర్త అని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ జావీద్ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తుకారాం, నాయకులు శంకర్, వెంకటేష్, శ్రీనివాస్,భీమన్న పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**- కేసిఆర్ ప్రభుత్వ గద్దె దిగే రోజులు దగ్గరపడ్డాయి.**

**-జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు**

ప్రభాతవార్త: ఆసిఫాబాద్ ప్రతినిధి :



రాష్ట్రంలో జగిరిజన టీఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజ్, ఇప్పుడు పదో తరగతి పేపర్ లీకేజీ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాన్ని బీజేపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఎప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ నిలదీస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ మరియు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజల్లో దోషులమవుతున్నామని సిగ్గుతో కక్ష్య సాధింపు చర్యగా అర్ధరాత్రి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇంట్లో చొరవడి అక్రమంగా అరెస్టు చేయడం, ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా రెబ్బెన నేషనల్ హైవేపై రాస్తారోకోలో బీజేపి జిలాళ్ల అధికారి ప్రతినిధి కేసరి అందజేయులు గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ర్పతీ శాఖలో అవినీతి పెరిగిపోయిందని, ముఖ్యమంత్రి కుటుంబం లక్ష కోట్ల రూపాయలు దోచుకుందని, తెలంగాణ రాష్ట్రం దివాలీ తీస్తుందని, నిరుద్యోగుల జీవితాలు నాశనం అయ్యాయని, వీటన్నిని పైన తెలంగాణ సమాజానికి బీజేపి పార్టీ భరోసా ఇస్తూ రాజీలేని పోరాటాలు చేస్తుందని దీన్ని ప్రజలు గమనిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో భారీ మూల్యం తప్పదని విద్యార్థుల నిరుద్యోగుల పక్షాన బీజేపి పార్టీ ప్రాణాలకు తెగించి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్, జిల్లా ఉపాధ్యాక్షులు గుల్బం చక్రపాణి, జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ, జిల్లా నాయకులు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్వులు గోలెం తిరుపతి, ఒదేలు, నవీన్‌గౌడ్, మండల ఉపాధ్యాక్షులు మహేందర్‌గౌడ్, రెబ్బెన టౌన్ అధ్యక్షులు పసుపులేటి మల్లేశం, ఓబీసి మోర్చా అధ్యక్షులు మల్లేష్, బోలింగ్ బూత్ అధ్యక్షులు నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.




## 28న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:



కాగజ్‌నగర్ పట్టణంలోని బాలభారతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు బాలభారతి ఎడ్యుకేషన్ సొసైటి చైర్మన్ ఖాజా వసీ మొద్దీన్, సొసైటి సభ్యులు జి. నాగేశ్వర్‌రావు, వినోద్ తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. 1963, ఏప్రిల్ 28న పాఠశాల ప్రారంభం అయిందని, ఈ 60 ఏళ్ల కాలంలో సుమారు 10 వేల మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసించి దేశ, విదేశాల్లో స్థిర పడ్డారని తెలిపారు. ఇందుకు తామెంతో గర్వ పడుతున్నామని అన్నారు. ఈ నెల 28న పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, ఎడ్యుకేషన్ సొసైటి మాజీ సభ్యులు హాజరు కావాలని వారు కోరారు. ఇతర వివరాల కోసం 8328429208, 9010890500, 9959271400, 9676849421 నెంబర్‌లలో సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో సొసైటి సభ్యులు ఈర్ల సునిల్‌కుమార్, ఎండి అఫ్రోజ్ అలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సువర్ణలత పాల్గొన్నారు.

## ఎనగంటి మనిషాకు సన్మానం

కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త:



స్వయం కృషితో అంచెలంచలుగా ఎదిగి యూరోప్‌లోని బొలొనియా యూనివర్సిటిలో మాస్టర్ సైన్స్(హార్టికల్చర్) ఉన్నత చదువులు పూర్తి చేసుకుని మాతృభూమికి విచ్చేసిన పద్మశాలీ ఆణిముత్యం ఎనగంటి పద్మలత-భిక్షపతి దంపతుల కుమార్తె ఎనగంటి మనిషాను వారి నివాసంలో సన్మానించడం జరిగిందని కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కటుకం మధుకర్, బూర సమ్మయ్య, ఉపాధ్యాక్షులు పడాల రాజయ్య, వంగరి రవికుమార్, గౌరవ సలహాదారులు గడదాసు శంకరయ్య, సంయుక్త కార్యదర్శులు దాసరి నారాయణ, వార్డు ఇంచార్జిలు కోడం శ్రీనివాస్, చిందం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన డీఎస్పి కరుణాకర్

సిర్పూర్ (టి),ప్రభాతవార్త:



సిర్పూర్(టి) బస్టాండ్ ఏరియాలో కుమ్రం భీం జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఆదేశాల మేరకు బుధవారం రోజున పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీఎస్పి కరుణాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా, ప్రజల దాహార్తిని తీర్చేందుకు పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎండలు మండుతున్న వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దీకొండ రమేష్ గౌడ్, ప్రోపేషనర్ ఎస్ఐ రాకేష్,వైస్ ఎంపీపీ ఈర్త సత్యనారాయణ, ఉప సర్పంచ్ తోట మహేష్,కోఆప్షన్ మెంబర్ కిజర్ హుస్సేన్, ఎంపిటిసి సోహెల్ అహ్మద్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు అఖిల్ , అబ్దుల్ అఖిల్ వార్డు సభ్యులు ఇఫాత్ హుస్సేన్, నాయకులు కారం నాని, దామరపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త:



కాగజ్‌నగర్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జడ్పీవైస్ చైర్మన్ మాట్లాడుతూ దేశానికి ఉప ప్రధానిగా ఎన్నో పదవులు నిర్వహించి పలు వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని, దళితుల,వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయమని, ఆయన చూపిన బాటలో నేటి యువత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఉమా మహేశ్వర్‌రావు, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్, మాజీ జడ్పిటిసి మౌల్కర్ లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

బెజ్జూర్ ,ప్రభాతవార్త:




బెజ్జూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఏరియాలో బుధవారం పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ వెంకటేష్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండాకాలం ఎండల తీవ్రతను ఎక్కువగా ఉన్నందున ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ప్రారంబించినట్లు ఆయన తెలిపారు. ప్రయాణికులు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఓఆర్ఎస్‌ను వెంట ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మోహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

సిర్పూర్ (టి),ప్రభాతవార్త:



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ రియాజ్ అలీ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చివరి శ్వాస వరకు కృషిచేసిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మాజీ ఉప ప్రధాని అని తెలిపారు .జనం కోసం ఆయన జీవితాన్ని సంపూర్ణంగా అంకితం చేసిన మహనీయుడు జయంతి వేడుకలు పండగల చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ముబీన్, వీఆర్ఓ శ్రావన్, దౌలత్, శంకర్, కైరాత్ అలీ, వార్డు సభ్యులు ఇఫత్‌హుస్సేన్ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషిచేయాలి

వాంకిడి ,ప్రభాతవార్త:



వాంకిడి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా వాంకిడి జడ్పీటిసి డాక్టర్ అజయ్‌కుమార్, ఎమ్మార్పిఎస్ కమిటి భవనంలోని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనక ప్రతీ ఒక్కరు కృషిచేయాలని అన్నారు. సబ్బండ వర్గాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని, దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిక్సూచిగా ఉందని, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసుకుంటూ ముందుకు వెళ్తుందని అన్నారు. ఎమ్మార్పిఎస్ నాయకులకు అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండే తుకారాం, బీఆర్ఎస్ యువ నాయకులు దీపక్ ముండే, ఎమ్మార్పిఎస్ మండల నాయకులు రవి,రొడ్డ శంకర్, విలాస్, బాపురావు, శివ,యువ

# జిన్నింగ్ మిల్లులతో ప్రజలకు ప్రాణపాయం

**-వెదజల్లుతున్న దుమ్ముధూళి, ధ్వని కాలుష్యం..**
**-ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు**
**- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**

*బోథ్, ప్రభాతవార్త:*







జిన్నింగ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలతో విద్యార్థులకు, సాయినగర్ కాలనీవాసులకు ప్రమాదం పొంచి ఉంది. ఇరువై ఐదు ఏండ్ల క్రితం అప్పటి టీడీపీ ప్రభుత్వం నీడ గూడు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్లు స్థలాలు ఇచ్చింది. స్థానికులే కాకుండా ఆయా గ్రామాల ప్రజలు ఇక్కడ జీవనం సాగిస్తున్నారు. కాలనీ ఏర్పడ్డాక కొన్ని సంవత్సరాల తర్వాత ప్రజలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల పక్కనే సాయి దత్త జన్నింగ్ ఫ్యాక్టరీ ఏర్పడింది. ఇండ్ల పక్కనే ఫ్యాక్టరీ ఎలా నిర్మిస్తారు అని అప్పట్లో భారీ ఎత్తున రాస్తారోకోలు చేపట్టారు. కొందరు మేధావులు జిన్నింగ్ యాజమాన్యంతో ఏకమై కాలనీ వాసులు ఎక్కడ లొంగుతారో తెలుసుకొని ముందు వరుస జిన్నింగ్ మిల్లుకు ఆనుకొని ఉన్న జనానికి తల రూ.వేలు, రూ.10వేలు ఇచ్చి వారి నోరు మూయించారు. ఫ్యాక్టరీ నిర్మిస్తే ఎం జరుగుతుంటే తెలియని జనం ఇప్పుడు ఇరటంలో పడి ఉక్కిరిబిక్కిరై పోతున్నారు. జిన్నింగ్ మిల్లు నుంచి వెలువడే ధుమ్ము ధూళి తాగునీరు నుంచి పీల్చే గాలి వరకు కలుషితం అవుతుంది. అనారోగ్యాల బారిన పడి అతలాకుతలం అవుతున్నారు. మూడు సంవత్సరాల క్రితం సాయి దత్త జిన్నింగ్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దట్టమైన పొగ వ్యాపించింది. ఊపిరి ఆడక ఇండ్లలో నుంచి ప్రాణాలు కాపాడుకోవడానికి తమ పిల్లలను సంకనేసుకొని పరుగులు తీసిన సంఘటనలు ఉన్నాయి. ఇటీవలే కాలనీకి చెందిన ఒకరు తీవ్ర అస్వస్థతకు గురై దుమ్ముతో మరణించాడు. ఇండ్ల పక్కనే ఫ్యాక్టరీ ఎలా నిర్మిస్తారు అధికారులు దీనికి పర్మిషన్ ఎలా ఇచ్చారో ఆలోచించేలేపో ఏడాదికి ఇద్దరు ముగ్గురు మరణిస్తూనే ఉన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల నుంచి బయట పడి ప్రాణాలు కాపాడుకోవాల్సింది ఎలా అని నెత్తినోరు కొట్టుకుంటున్న సాయినగర్ కాలనీ వాసులు. ఇక రాఘవేంద్ర జిన్నింగ్ ఫ్యాక్టరీని ఆనుకొని ఆదర్శ కస్తూరిభా రెండు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. కస్తూరిభా బాలికలు అతి దగ్గరగా ఉండడంతో అధికంగా పాఠశాలలో దుమ్ము వెలువడుతుంది. చర్మ రోగాలు ఇతర అనారోగ్యాలతో విద్యార్థినిలు సతమత మవుతున్నారు. ఇటీవలే జిన్నింగ్ మిల్లులో ఒక అగ్ని ప్రమాదం జరిగి ప్లాస్టిక్ వాసనతో నల్లటి పోగా వ్యాపించింది. విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇటు విద్యార్థుల భవిష్యత్ అటు కాలనీ వాసుల జీవన సమస్యలపై పెద్ద ఎత్తున కాలనీవాసులు జిల్లా కలెక్టర్, నాయకులకు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

*బోథ్, ప్రభాతవార్త:*



మండలంలోని సొనాల గ్రామంలో జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ప్రధాన కూడళ్లలో శోభయాత్ర నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎంపీపీ తుల శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, పొచ్చెర ఎంపీటీసీ మైపాల్, అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి రమేశ్ బత్తుల, మాజీ ఎంపీటీసీ ఇచ్చోడ అధ్యక్షులు పోతన్న లలిత, ఎమ్మార్పీఎస్ నాయకులు దినేష్; ఉత్సవ కమిటీ సభ్యులు ప్రేమ్ రాజు, మహేశ్, అనిల్, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను విడుదల చేయాలి

*బోథ్, ప్రభాతవార్త:*



కరీంనగర్ ఎంపీ, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను అక్రమంగా అరెస్ట్ చేసినందుకు నిరసనగా బోథ్ మండల కేంద్రం బస్టాండ్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించిన బీజేపీ నాయకులను పోలీసు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈకార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజు యాదవ్, తూము సూర్యం, ముత్యం శ్రీకాంత్, సోలంకి సాయి, వెండి సోమేశ్వర్, సాయి, భారత్, సాయి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ అక్రమ అరెస్ట్ అప్రజాస్వామికం

*నేరడిగొండ,ప్రభాతవార్త:*




భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ బుధవారం అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ నేరడిగొండలో అంబేద్కర్ విగ్రహం కూడలి ఎదుట ప్రభుత్వదిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని అర్ధరాత్రి అరెస్ట్ చేయడం ప్రజాస్వామికమని, తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్ రాజ్యం, లీకేజీల రాజ్యం నడుస్తుందని, నిరుద్యోగులకు విద్యార్థులకు ధైర్యం, నింపడానికి బండి సంజయ్ నిరసన కార్యక్రమాలు చేస్తుంటే అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం నిర్మాణానికి నిధుల విడుదల

*జైనథ్, ప్రభాతవార్త:*

మండలంతో పాటు చుట్టు పక్కల గ్రామీణ క్రీడాకారుల కోసం క్రీడ మైదానం అందుబాటులోకి రానుంది. జైనథ్ మండల కేంద్రంలో నిర్మించే మినీ స్టేడియం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. మినీ స్టేడియం నిర్మాణం కోసం రూ.3కోట్ల 58లక్షల రూపాయల నిధులను విడుదల చేయగా, అందులో 2కోట్ల 79లక్షల నిధులకు పనుల నిర్మాణానికి టెండర్ పిలిచింది. 3కోట్ల 58లక్షలతో భవన సముదాయం, క్రీడలను వీక్షించేందుకు ప్రజల కోసం గ్యాలరీ నిర్మాణంతో పాటు క్రీడ మైదాన తదితర వాటిని నిర్మించనున్నారు. అటు ఈ జైనథ్ మినీ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు, స్టేడియం నిర్మాణానికి కృషి చేసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్నకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అణగారిన కులాల అభివృద్ధికి విశేష కృషి

*ఉట్నూర్, ప్రభాతవార్త:*



అణగారిన కులాల అభివృద్ధికి విశేష కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దిలీప్‌కుమార్ అన్నారు. బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఏఓ రాంబాయి, అకౌంట్స్ అధికారి కరీం, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, ఆర్‌సీఓ గంగాధర్, డీపీఓ ప్రవీణ్, పేసా కో ఆర్డినేటర్ వసంత్‌రావు పాల్గొన్నారు.

## మహనీయుని ఆడుగుజాడలో నడుద్దాం

*ఉట్నూర్,ప్రభాతవార్త:*

మహనీయుని ఆడుగుజాడలో నడుద్దామని ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఉట్నూర్ పట్టణంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, ఉట్నూర్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

*ఉట్నూర్, ప్రభాతవార్త:*



బాబు జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్ అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం ఉట్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ రమేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసండ్ల ప్రభాకర్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు తన్నీరు సతీష్, పరుశురాం పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం

**- జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్**

*ఉట్నూర్, ప్రభాతవార్త:*



బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. ఉట్నూర్‌లోని అంగడి బజార్ వద్ద బుధవారం జగ్జీవన్‌రాం జయంతి ఘనంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ ముఖ్య అతిథిగా హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం జడ్పీ చైర్మన్ మాట్లాడారు. మహనీయుల సేవలు మరిచిపోరాదని, మహనీయుల సేవల కృషి వల్లనే మనం ఈ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్రా జైవంతు రావు, వెడ్మ బొజ్జు, కొమ్ము బాపురావ్, బిరుదుల లాజర్, సాతరి రాజు, ఆశన్న, అరికిల్ల అశోక్, చంద్రయ్య, కాంతారావు, బొంత ఆషారెడినడ, మర్సుకోల తిరుపతి, శ్రీనివాస్, గడ్డం ప్రకాష్, రామారావు పాల్గొన్నారు.

# కార్యకర్తలు, ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బలగం

## -ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీకి భారీ విజయం ఖాయం

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్పర్సన్ కోవలక్ష్మి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలని ఆమె అన్నారు. మేము చట్ట సభల్లో ఉన్నామంటే ప్రధాన కారణం మాకార్యకర్తలు ఇచ్చిన బలం అని గుర్తు



చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అద్భుతమైన సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత సీఎం కేసిఆర్కే దక్కుతుందన్నారు. రైతు భీమా లాంటి పథకాలను దేశంలో అధికారంలో ఉన్న పార్టీలు ఇవ్వడం లేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి సరైన బద్ది చెప్పాలంటే రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవడం మనందరి బాద్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్రావు, జడ్పీటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్రావు, ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గందం శ్రీనివాస్, జైనూర్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంతియాజ్లాల, మార్కెట్ కమిటి చైర్మన్ గాదవేణి మల్లేష్, సింగిల్ విండోచైర్మన్ అలిబిన్ అహ్మద్, హైమత్ అబ్దుల్లా, బాలేశ్వర్గౌడ్, సర్పంచ్లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీపీఆర్పై అవగాహన

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భైంసా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కాశీనాథ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్రాం జయంతి సందర్భంగా బుధ వారం రోజు భైంసా డాక్టర్ అసో సియేషన్ హాల్లో సీపీఐఆర్పై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి సీపీఆర్పై శిక్షణ ఇచ్చారు. నిజామాబాద్ మెడికల్ కళాశాల నుంచి మెడిసిన్, పిడియాట్రిక్, ఆర్థోపెడిక్ విభాగంలో పోస్టు గ్రాడ్యుయేషణ్ చేస్తూ శిక్షణలో భాగంగా భైంసా ఆసుపత్రిలో సేవలు చేస్తున్న డాక్టర్లు ప్రణయ్, వినయ్, రవికుమార్, సిపిఆర్ శిక్షణ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ముష్కం రామకృష్ణగౌడ్, భైంసా డాక్టర్స్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కుమార్ యాదవ్, ఆసుపత్రి, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాయజ్ఞ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్నగర్ టౌన్,ప్రభాతవార్త:

కాగజ్నగర్ పట్టణంలోని న్యూ కాలనీలో గల గాయత్రి మందిరంలో 24 కుండీల మహాయజ్ఞంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ మందిరం నుండి 24 కుండీల గాయత్రి మహాయజ్ఞం ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం గాయత్రి మందిర కమిటి సభ్యులు ఎమ్మెల్యేకు శాలువాత కప్పి సన్మానం చేశారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

కాగజ్నగర్ ,ప్రభాతవార్త:



కాగజ్నగర్ పట్టణంలోని సర్సిల్క్ చౌరస్తాలో బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ పద్మశాలీ సేవా సంఘం నాయకులు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రమానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్కుమార్, గౌరవ సంఘ మార్గదర్శకులు, ఎంఈఓ గడ్డం బిక్షపతి, గౌరవ అధ్యక్షులు కటుకం మధూకర్,బూర సమ్మయ్య, ఉపాధ్యాక్షులు పడాల రాజయ్య, వంగరి రవికుమార్, గౌరవ సలహాదారులు గడదాసు శంకరయ్య, సంయుక్త కార్యదర్శులు దాసరి నారాయణ, అడేటి రమేష్, వెంగల సంపత్, సామల సదాశివ్, కొడం శ్రీనివాస్, ఈగల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

చింతలమానేపల్లి ,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కోంద్ర బ్రహ్మయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు, బడుగు బలహీన అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత దేశ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ఘనంగా జరుపుకున్నారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళురల్పించారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ప్రతిష్టాపనకు ఎంపీపీ డుబ్బుల నానయ్య చేతుల మీదుగా భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎమ్మార్పిఎస్ అధ్యక్షులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఒకవైపు దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని సమరం సాగించిన రాజకీయ సామాజిక విప్లవ యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు నక్క శంకర్, పిట్టల సత్యనారాయణ, నాందిపేట రామయ్య, గోగుర్ల పోచయ్య, మండల అధ్యక్షుడు ఇప్ప మహేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డుబ్బుల వెంకయ్య, సురేష్, బీఎస్పి పార్టీ మండల అధ్యక్షుడు గోమాసే లాహాంచు, ఎమ్మార్పిఎస్ నాయకులు సాలయ్య, శంకర్, విలాస్, ప్రకాష్, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

కెరమెరి ,ప్రభాతవార్త:



కెరమెరి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం మార్కెట్ యార్డులో బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎమ్మార్పిఎస్ నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని గొప్ప సంఘసంస్కర్త అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వివేక్ రాజు, ఎమ్మార్పిఎస్ నాయకులు కంబాల రాజయ్య, వెంకటస్వామి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

కౌటాల,ప్రభాతవార్త:

బాబు జగ్జీవన్ రామ్ జయంతిని మండలంలోని తలోడి చౌరస్తాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కౌటాల సీఐ సాధిక్ పాషా ప్రజాప్రతినిధులు ఎమ్మార్పిఎస్ నాయకులు ఘనంగా పూలమాలలు వేసి నివాళురల్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడి ఆయన గొప్పతనాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఒజ్జుల మౌనిష్, ఉప సర్పంచ్ పసునూరి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు రవీందర్ గౌడ్ శ్రీనివాస్, రామచందర్, డబ్బా గోపాల్, సత్తన్న, గులాబ్రావు, మాజీ సర్పంచ్ రాజు, ఎమ్మార్పిఎస్ నాయ కులు, నక్క శంకర్, దేవయ్య, సత్యనా రాయణ, భాస్కర్, అశోక్, విఠల్, కరుణాకర్, వెంకటేష్, రాంచందర్, బానయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్రామ్ జయంతి వేడుకలు

కాగజ్నగర్ టౌన్ ,ప్రభాతవార్త:



కాగజ్నగర్ పట్టణంలోని సర్సిల్క్ కాలనీలో బుధవారం బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 ఏప్రిల్ 1908న బాబు జగ్జీవన్ రామ్ జన్మించారిన, ఆయన ప్రముఖ భారతీయ, రాజకీయ నాయకుడు, ఇతర షెడ్యూల్డ్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు ముత్తు అశోక్ కుమార్, పట్టణ ఉపాధ్యాక్షులు దెబ్బెటి శ్రీనివాస్, రవికాంత్, మల్లేష్, ఉపాధ్యా సంఘాలు, కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపి నాయకుల ముందస్తు అరెస్టు

బెజ్జూర్ ,ప్రభాతవార్త:



బెజ్జూర్ మండల కేంద్రంలో బుధవారం బీజేపి నాయకులు నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధమైనందున ముందస్తుగా ఎస్ఐ వెంకటేష్ నాయుకులను అరెస్టుచేసి పోలీస్స్టేషన్కు తరించారు. అనంతరం కొన్ని గంటల తర్వాత విడిచిపెట్టారు. ఈ సందర్భంగా బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ నిరసన వ్యక్తం చేయడానికి వెళ్తున్న తమను పోలీసులు అరెస్టు చేయడం ఏమైనా చర్యగా వారు తెలిపారు. అరెస్టైన వారిలో బీజేపి మండల అధ్యక్షుడు జాడి దిగంబర్, మండల ప్రధాన కార్యదర్శి ఉమ్మెర బాలకృష్ణ, నికాడి శ్రీనివాస్, ఇతర నాయకులు ఉన్నారు.

## సైబర్ క్రైమ్పై అవగాహన

పెంచికల్పేట్ ,ప్రభాతవార్త:



పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి, కొత్తగూడ గ్రామస్థులకు ఎస్ఐ విజయ్కుమార్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ మెంబర్ ఇంటర్నెట్ ద్వారా జరుగుతున్న మోసాలపై గ్రామస్థులకు వివరించారు. మొబైల్స్కి లింక్స్ పంపిస్తు ఓటీపీ అడిగి బ్యాంకులో అకౌంట్స్ ఖాళీ చేస్తున్నారు అని తెలియని వాళ్లకు ఆధార్ నెంబర్ కానీ ఓటీపీలు కానీ షేర్ చేయొద్దని హెచ్చరించారు. అలాగే క్రికెట్ ఆన్లైన్ బెట్టింగ్స్లో మోసపోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఏఎస్ఐ కానిస్టేబుల్ హరీష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముగిసిన కోనేరు యువసేన క్రికెట్ టోర్నమెంట్

బెజ్జూర్ ,ప్రభాతవార్త:



బెజ్జూర్ మండలంలోని అంబగట్ట గ్రామంలో కోనేరు యూత్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న కోనేరు యువసేన క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగియడంతో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సిడెం సకారం విజేతలకు బహుమతులను అందించారు. ప్రథమ బహుమతి బెజ్జూర్ జట్టుకు 20 వేల రూపాయల నగదు, ద్వితీయ బహుమతి, అంబగట్ట జట్టుకు 10 వేల రూపాయల నగదు మరియు షీల్డులను అందించారు. అనంతరం యువకులు క్రీడల్లో రాణిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలండి తిరుపతి, నాయకులు తెలంగాణ జావిద్, ఎస్సిఆర్పి పంద్రం భిక్షమయ్య, క్రీడాకారులు ఉన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్‌రాం 116వ జయంతి వేడుకలు

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్వాతంత్ర సమరయోధుడు, మొదటి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం 116వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంతం మురళీధర్, ఉప సర్పంచ్ ముత్యం, అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షుడు బొడ్డు నరేష్, కొండ రమేష్, హర్ష వర్ధన్, వినోద్, దరువు భోజన్న, సిద్దు, నవీన్, సాయన్న, తదితరులు పాల్గొన్నారు. జాం



బాలికల గురుకులంలో జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు..సారంగాపూర్ మండల కేంద్రం లోని జామ్ బాలికల గురుకులంలో స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ మొదటి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం 116వ జయంతి వేడుకలను బుధ వారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర ఉద్యమంలో ఆయన కీలకంగా వ్యవహరించారని, ఆయన దేశానికి ఎన్నోసేవలను చేశారని గురు కుల ప్రిన్సిపాల్ కళ్యాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వరూపరాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్‌కు భారతరత్న పురస్కారం అందించాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని ఆయనకు భారతరత్న పురస్కారం బ్లూ బీమ్ యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో గల బాబు జగ్జీవన్ రామ్ చౌక్‌లో ఆయన 116 జయంతిని బ్లూ బీమ్ యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించుకున్నారు. అధ్యక్షులు ప్రేమేందర్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త ఉప ప్రధానిగా రాజ్యాంగ పరిషత్ సభ్యుడు అంటారని వారికి సమానత్వం కోసం ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ అనే సంస్థను స్థాపించి బడుగు బలహీన వర్గాల విముక్తి కోసం పోరాడిన యోధుడు ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలని ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని బ్లూ బీమ్ యూత్ సభ్యులు మండలంలోని గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బెడ్ షీట్లు పంపిణీ చేసి ఉదారాతను చాటారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ చంటి ఎస్ఎంసీ చైర్మన్ గంగన్న, బ్లూ బీమ్ యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ సభ్యులు శేఖర్, ప్రసాద్, రాములు, శివమణి, సంతోష్, రాజు, సందీప్ తరుణ్, గ్రామస్తులు బాపన్న, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

### - నివాళులర్పించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భారతదేశ మాజీ ఉప ప్రధాని, దళితు ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్మల్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంతోపాటు, కేంద్ర ప్రభుత్వంలో అనేక పదవులు చేపట్టి బాబ జగ్జీవన్‌రామ్ దళితుల అభ్యున్నతికి పాటుపడ్డారని అన్నారు. ఇలాంటి స్ఫూర్తిదాయకమైన నేతల ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ,బీసీల అభ్యున్నతి కోసం పాటుపడుతోందని, వారందరూ ఈ ప్రభుత్వం ఇస్తున్న అవకాశాలను ఉపగించుకున్నప్పుడే జగ్జీవన్‌రామ్ ఆశయాలను నెరవేరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అడిషినల్ కలెక్టర్ రాంబాబు, ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## భారతదేశం అమూల్య రత్నం బాబు జగ్జీవన్ రామ్

### .. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త:

భారతదేశం అమూల్య రత్నం బాబు జగ్జీవన్ రామ్ అని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం కాగజ్‌నగర్ పట్టణం లోని సర్‌సిల్క్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్య క్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనం కోసమే ఆయన జీవితాన్ని సంపూర్ణంగా అంకితం చేసిన మహనీయుడి జయంతి ప్రతీ ఒక్కరు పండగల చేసుకోవాలని మంచి పనులు చేసిన నాయకుడిని ప్రజలు ఎప్పటికి గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రియాల్టార్ల అడ్డ మందమర్రి గడ్డ

మందమర్రి, ప్రభాతవార్త



రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో మంద మర్రి పట్టణం ఒకటి జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉండటం వలన కార్మికులకు నెల నెల జీతాలు వస్తాయని తెలిసి కొంత మంది రియల్టర్లు మందమర్రిలో ఉన్న గిరిజన భూములపై కన్నేసి వారికి డబ్బుల ఆశ చూపించి లేదా వారి రక్తసంబంధీకుల మధ్య ఉన్న గొడవల ఆసరాగా చేసుకోని ఎలాగైనా భూములను దక్కించుకొని తరువాత వాటిని ప్లాట్లుగా మార్చి కోట్లు సంపాదిస్తున్న వైనం మందమర్రి ఏరియాలో 1/70 యాక్ట్ అమలులో ఉన్నప్పటికి కొంతమంది రాయల్ ఎస్టేట్ వ్యాపారుస్తులు గిరిజన భూములను ప్లాట్లుగా మార్చి అమ్ముతున్నారు. అయినా కానీ సంబంధిత రెవిన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టుగా ఎందుకు వ్యవహరిస్తున్నారని ప్రజలు అడుగుతున్నారు. మందమర్రిలో జరుగుతున్న అక్రమాలను ఆపాల్సింది పోయి అధికారులే వారికి సహయ సహకారాలు అందిస్తున్నారని వారి అండ దండాలు లేనిదే మందమర్రి ఏరియాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగుతుందా ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా కొంతమంది రియల్టర్లు భూమిని కబాంజ చేస్తున్నప్పటికి అధికారులు ఏమి చేయలేక చూస్తూ ఉండిపోవడమేమిటని ప్రజలు అంటున్నారు. అధికారులను ఇదేంటని అడిగిన ఎడల కబ్జాదారులకు నోటీపులు పంపిస్తున్నాం అనే సమాధానంతో సర్ది చెప్తున్నారు. తప్ప అక్రమ నిర్మాణాలను కూల్చేది లేదు రియల్ ఎస్టేట్స్ వ్యాపారాన్ని ఆపేది లేదు అన్నట్టుగా ఉంది. అధికారులు తీరు మందమర్రి పట్టణంలో అందుగుల శ్రీనివాస్ అనే ఒక బిజెపి లీడర్ ఒక గిరిజనుడి భూమిని అధికారుల అండదండలతో తన పేరు పైకి మార్చుకొని ప్లాట్లుగా మార్చి అమాయకులైన ప్రజలకు అమ్మినట్టు తెలుస్తుంది ఈ యొక్క భూమికి సంబంధించి హైకోర్టు ఆర్డర్ ఉన్నప్పటికి రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని బాధితుడు కలెక్టరుకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరిజన భూములను గవర్నమెంటు భూములను రక్షించవలసిందిగా ప్రజలు కోరడమైనది.

## బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలు

### -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే జోగురామన్న మండిపడ్డారు. పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజ్ వ్యవహారంలో బీజేపీ కార్యకర్త ప్రశాంత్ పాత్ర ఉందని సాక్షాధారాలతో సహా బయటపడిందని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పదో తరగతి పరీక్ష పేపర్ల లీకేజ్ ఖచ్చితంగా బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుట్ర అని, లీకేజ్‌కి పాల్పడిన ప్రశాంత్ అనే వ్యక్తి బీజేపీ కార్యకర్తనా కాదా, పార్టీ తరపున సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నాడా లేదా అన్న ప్రశ్నకు బండి సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ అయిన రెండు గంటల్లో 140సార్లు బీజేపీ నేతలకు ప్రశాంత్ ఫోన్ చేశారన్నది సాక్షాలతో సహ రుజువైందని పేర్కొన్నారు.లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బండి సంజయ్‌పై విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి అన్ని పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదులు

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

### -ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్‌లో ముందుగా బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే, జిల్లాకలెక్టర్, డీసీసీబీ చైర్మన్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, బహుజన సంఘాలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి జగ్జీవనరాం చౌక్ వరకు డీజే నడుమ బహుజన పాటలతో ఆడుతూ పాడుతూ ర్యాలీగా వెళ్లి చౌరస్తాలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం నిర్వహించుకున్న సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే జోగురామన్న, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్‌అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజన్న, నాగన్న, భీంసరి ఎంపీటీసీ బిక్కి గంగాధర్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మల్లేష్, నాయకులు అజయ్, అశోక్, శివకుమార్, నర్సింగ్ పాల్గొన్నారు.

## కొండగట్టుకు హనుమాన్ దీక్ష స్వాములు

దండేపల్లి, ప్రభాతవార్త



మండలంలోని చింతపల్లి నుండి జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వరకు బుధవారం దండేపల్లి ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, అక్కల చంద్రశేఖర్, పంగిలి మల్లేష్‌తో సహా 20 మంది హనుమాన్ దీక్ష స్వాములు పాదయాత్రగా వెళ్లారు. గ్రామ ప్రజంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని వెళ్లే ముందు గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వీరంతా శుక్రవారం కొండగట్టులో హనుమాన్ దీక్ష విరమింప చేస్తారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ముథోల్, ప్రభాతవార్త :



ముథోల్ మండలంలోని గన్నోర, తరోడ, విఠోలి తాండ, బోరేగామ్, బ్రాహ్మణగామ్ గ్రామాలకు చెందిన పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం మంజూరైంది. దీంతో ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి ఆదేశానుసారం ఇందుకు సంబంధించిన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ముథోల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేంధర్‌రెడ్డి, నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లావణ్య రవీంధర్‌రెడ్డి, ఎంపిటిసి ఆత్మస్వరూప్, దేవన్న, సర్పంచ్‌లు విజేష్, శ్వేత రవికిరణ్ గౌడ్, కిష్టయ్య, గౌతమ్, ఎర్రం అమృత మురళీ, అశ్విని మైసాజీ, రాంచందర్, రాజేంధర్‌రెడ్డి, సాయినాథ్, మాజీ సర్పంచ్ ఆరిఫ్ ఉద్దీన్, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్

## -టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్, ప్రభాతవార్త:

బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం జగ్జీవన్‌రాం 116వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య, మండల అధ్యక్షుడు అచ్చ దేవానందం, మండల అధ్యక్షుడు దూట రాజేశ్వర్, మైనారిటీ అధ్యక్షుడు సలీం, సీనియర్ నాయకులు ఖయ్యుం, సయ్యద్ నిసార్ పాల్గొన్నారు.



# అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలి

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 5:

అక్రమంగా అరెస్ట్ చేసి చంచల్‌గైడ జైలుకు తరలించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్‌ను వెంటనే విడుదల చేయాలని యవ్వుజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం హాలియాలో అక్రమ అరెస్ట్‌లను నిరిసస్తూ రాస్తారోకో నిర్వహించగా యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేపర్ లీక్ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి చేయడానికి వెళ్తునన నాయకులను అరెస్ట్ చేసి ప్రశ్నించే గొంతును అనగొక్కుతున్నారని ఎదెద్వ చేశారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టౌన్ వర్కింగ్ ప్రుసిడెంట్ నెర్మటి వెంకట్‌రెడ్డి, పగడాల నాగరాజు, మేరావత్ మునినాయక్, గుర్రం అమరేందర్‌రెడ్డి, బొంగరాల ఏసురాజు, సాజిద్, గోపాల సూర్యచంద్ర, మేకల శ్రీకాంత్, మేరావత్ రంగసాయి, అనల్, అజ్జు,



వినోద్‌కుమార్, దినేస్, ఉదయ్, బ్రహ్మ, విజయ్, సంతోస్, మదర్, కోటేస్ తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీల పేరుతో ప్రభుత్వాన్ని బదానం చేసేందుకు బీజేపీ కుట్ర

## ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 5:

పేపర్ లీకేజీల పేరుతో ప్రభుత్వాన్ని బదానం చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ అధికార దాహంతో బీజుఏపీ నాయకులు పోటీ పరీక్షలకు హాజరవుతున్నయువకులు, పదో తరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడడం సరికాదన్నారు. గ్రూప్-2, పదో తరగతి పరీక్ష పసేపర్ లీకేజీల కుట్రలో బీజేపీ నాయకులకే సంంథం ఉంది కానీ బీఅర్ఎస్ నాయకులు ఏ సంబంధం లేదన్నారు. పరీక్ష పేపర్లను బీజుపీ నాయకులు సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేయించడం అనూతికమన్నారు. బీజేపీ నాయకుల తప్పుడు మాటలు నమ్మి పరీక్ష పేపర్ల లీకేజీల పుఏరుతో యువకులు, విద్యార్థులు అత్మహత్యకు పాల్పడితే అందుకు బీజేపీ నాయకులే బాధ్యత వహించాలన్నారు. పదో తరగతి పేపర్ లీఏజీలో బీజేపీ నాయకుల పాత్రపై కాంగ్రెస్ పార్టీ నాయకులు మౌనం వీడి మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపాల్



చైర్‌పర్స న్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, బహునూతల నరేందర్, చెరుపల్లి ముత్యాలు, నల్లగొండ సుధాకర్, సురభి రాంబాబు, కేతావత్ బిక్షనాయక్, ప్రసాద్, గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి, దొరేపల్లి వెంకన్న, చాపల సైదులు, రామలింగయ్య, కాట్నం నాగరాజుగౌడ్, తిరువలేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులకు హెపీసీ వేతనాలు చెల్లించాలి

## - ఏఐటీయూసి ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందర్

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసి ఆధ్వర్యంలో బెల్లంపల్లి ఏరియా గోలేటి హెచ్‌పి ఇంచార్జి డీజీఎం రాజుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కుమ్రం భీం జిల్లా ఏఐటీయూసి ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందర్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో యాజమాన్యం ఘోరంగా విఫలమైందని అన్నారు. యాజమ్యానికి బొగ్గు ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ కార్మికులపై లేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ సింగరేణి కార్మికుల మారుపేర్లను వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన కాంట్రాక్టు కార్మికులకు కూడా ఓఆర్ఎస్ మజ్జిగ ప్యాకెట్లు వెంటనే ఇవ్వాలని అలాగే కాంట్రాక్టు కార్మికులకు ప్రతీనెల వేతనాలు 10వ తేదీలోపు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల సీఎంపీఎఫ్ వివరాలు గత ఐదు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని దీంతో కార్మికులంతా గంగరగోళానికి గురవుతన్నారని యాజమాన్యం వెంటనే పెండింగ్‌లో ఉన్న సీఎంపీఎఫ్ చిట్టీలు ఇవ్వాలని అన్నారు. సింగరేణికి వచ్చిన లాభాలను వెంటనే ప్రకటించాలని కార్మికులకు, కాంట్రాక్టు కార్మికులకు 40శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈనెల 18వ తేదీన జేబీసీసీఐ సమావేశం కొల్‌కత్తలో ఉంటుందని సమావేశంలో కాంట్రాక్టు కార్మికులకు జనవరి 2013 నుండి హైపర్ కమిటి వతేనాలు చెల్లించే విధంగా సింగరేణి యాజమాన్యంతో అగ్రిమెంట్ చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు రాజన్న, శోభన్, మహేందర్, రవి, నాగరాజు, శ్యామ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

ముథోల్, ప్రభాతవార్త :



ముథోల్ మండలంలో నిర్వహించనున్న టీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు అఫ్రోజ్‌ఖాన్ అన్నారు. బుధవారం ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశాన్ని కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. మండలంలో రెండుచోట్ల బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 10వ తేదిన ముథోల్‌లో ఆత్మీయ సమ్మేలనంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సఖ్యలో వచ్చేవిధంగా చూడాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో పీఎసిఎస్ చైర్మెన్ సురేంధర్‌రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు రాంరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాళిద్, నాయకులు రవీంధర్‌రెడ్డి, పోతన్నయాదవ్, ఆరిఫ్ ఉద్దిన్, శ్యాంరావు, పోశెట్టి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.